
# సెకండ్ హనీమూన్...

యం.శ్రీనివాస్




డిన్నర్ లాగించేసి టీవీ చూస్తూ సోఫాలో సెటిలయ్యాడు కళాకృష్ణ. ఇంతలో కిచెన్‌లో అన్నీ సర్దేసి వచ్చి భర్త పక్కనే కూర్చుంటూ అతని చేతిలోని రిమోట్ లాక్కుని చానెల్ మార్చింది సావేరి.

భర్త మీదకు జారిపోతూ ''ప్లీజ్ అండీ! వెన్నెల కురిసి చాన్నాళ్లయిందిగా'' అంది గోముగా.

భార్య అలా అనేసరికి ఒక్కసారిగా ఉత్సాహం ఉప్పొంగింది కాబోలు కళాకృష్ణ ఎప్పట్లా 'అబ్బే మూడ్ లేదు' అనకుండా బెడ్‌రూమ్‌లోకి ఆమెను అలాగే అక్కున చేర్చుకుని దారితీశాడు.

ఆ సమయాన భర్త గాఢపరిష్వంగంలో దప్పిక గొన్న లేడిలా నలిగిపోతూనే ఎక్కడ భర్త మూడ్ మధ్యలోనే అవుట్ అయిపోతుందేమోనన్న భయంతో అతన్ని బాగా ఉత్తేజపరచడానికి శతవిధాలా ప్రయత్నిస్తోంది.

వీణను ఎక్కడ ఎలా శృతి చేస్తే రాగం రసరంజకం అవుతుందో తెల్సిన వాడిని విద్వాంసుడంటారు. కానీ ఇక్కడ విద్వాంసుడిని ఎక్కడ ఎలా స్పందింపజేస్తే తీగలను హృద్యంగా శృతి చేయగలడో తెల్సిన వీణ లాంటి జాణ సావేరి!

రససిద్ధి పొందకుండానే రాగాలాపన అర్థాంతరంగా ఆపేస్తే రసాభాస అవుతాడని తనకు తెల్సు. అలా ఎన్ని సార్లు కాలేదు?

ఇంతలో ఉన్నట్టుండి పక్కమంచం మీద పడుకున్న మనవడు 'బేర్‌ర్‌ర్..'మంటూ ఏడుపు లంకించుకున్నాడు. అంతే!

సావేరికి ఎక్కడలేని కోపం ముంచుకొచ్చింది. మనవడికి రెండు అంటించాలన్న కోపాన్ని అతికష్టమ్మీద ఆపుకుంది. పైకి లేచి చీర సవరించుకుని

పిల్లాడ్ని ఎత్తుకుని మంచినీళ్లు తాగించడానికి హాల్లోకి వచ్చింది.

ఎదురుగా వున్న బెడ్‌రూమ్‌ను చూసేసరికి చాలా చిరాకనిపించింది. అది తన కొడుకు కోడలికి కేటాయించిన గది. వాళ్ల సుపుత్రుడే ఇందాక తన ఏడుపుతో అంతరాయం కలిగించి రసాభాస చేసింది. 'వీడ్ని వాళ్లగదిలో తమతోనే పడుకోబెట్టుకోవచ్చుగా! ఛీ ఛీ' లోలోపలే చిరాకు పడసాగింది. సావేరిలో అసంతృప్తి, అర్థాకలి భావన ముంచుకొచ్చాయి.

'ఆ! ఈ రోజంటే వీడు నిద్రలేచి పాడు చేశాడు. కానీ ఇంతకు ముందు ఎన్నిసార్లు ఈ మహానుభావుడు మధ్యలోనే మూడ్ అవుటయ్యి అసంతృప్తి మిగల్చలేదు?' అనుకుంది లోలోపల.

అయినా నలభై ఏడేళ్లకే వృద్ధాప్యం వచ్చేసిందా తన భర్తకు? పత్రికల్లో సెక్స్ స్పెషలిస్టులకు డెబ్బై ఏళ్లు నిండిన వాళ్లు కూడా 'రోజూ కలుస్తాము. కలవొచ్చాలేదా?' అంటూ ఉత్తరాలు రాస్తుంటారే! ఓవేళ తన భర్తకు డయాబెటీస్ కానీ లేదు కదా! మొన్నామధ్య చేయించుకున్న పరీక్షల్లో 'నిల్' రిపోర్ట్ వచ్చింది మరి!

మనవడితోపాటు భర్త కూడా మంచి నిద్రలోకి జారుకున్నాడు. మళ్లీ భర్తను నిద్రలేపే ప్రయత్నం చేయలేదు.

అదే పెళ్లయిన మొదట్లో వెన్నెల ధారాపాతంగా కురుస్తుంటే జాగరణ! కానీ ఇప్పుడు వెన్నెల కరువై జాగరణ!

అన్నట్టు దాంపత్య సుఖానికి వాళ్లు పెట్టుకున్న కోడ్ వర్డ్ 'వెన్నెల కురవడం'!

ఆమధ్య అంటే- ఓ ఏడాది క్రితం ఏవో మందులు మాకులు, పసర్లు, చెట్లవేర్లు, స్ప్రేలు, ఇంజక్షన్లు, విటమిన్ క్యాప్సిల్సూ ఇంకా ఏవేవో తీసుకునేవారు పత్రికల్లో గుప్పించే ప్రకటనలను చూసి. అవి తీసుకున్నప్పుడు మాత్రం పర్వాలేదు. వెన్నెల ఏదో ఏవరేజ్‌గా కురిసేది. అసలు అలాంటివి వాడకూడదని వాటివలన సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా వుంటాయని తన ఫ్రెండ్ బృందావని చాలాసార్లు చెప్పింది. కొంపముంచి వాటి ప్రభావం తోగానీ ఆయన ఇలా తయారవలేదు కదా!

సావేరి వయసు ఫార్టీ ప్లస్సే అయినప్పటికీ ఇంకా ఆమెకు 'వెన్నెల కురవడం' మీద ఏమాత్రం వ్యామోహం తీరలేదు.

ఆ మాటకొస్తే ఆమె రూపంలో బింకం ఏమాత్రం ఇంకా చెక్కుచెదరలేదు. స్వర్ణకాంతిలా చిక్కగా, నింగిన మెరిసే చుక్కలా, నడిరేయి సంద్రాన చుక్కానిలా, ఆమె మోము దర్శించడమే లక్కులా, అందం ఆమె జన్మహక్కులా...

చెప్పలేని ది మోస్ట్ బ్యూటిఫుల్ చార్మింగ్ లేడీ... సావేరి!

లేచొచ్చి హాల్లో కూర్చుని టీవీ ఆన్ చేసింది. అదే పనిగా చానెల్స్ మార్చింది. ఏ ప్రోగ్రామ్ మీద కూడా ఏకాగ్రత కుదర్చలేకపోతోంది.

అప్పుడు చూసింది చిన్న కూతురు రూంలో లైట్ ఇంకా వెలుగుతూనే వుంది. లేచి చిన్నకూతురు గదిలోకి దారితీసింది సావేరి తలుపు తెరుచుకుని.

''రేపు కాలేజీలో ఎసైన్‌మెంట్ వుంది మమ్మీ. అందుకే చదువుకుంటున్నా'' అంది తల్లిని చూడగానే.

సావేరి ఏమీ మాట్లాడకుండా అక్కడున్న సింగిల్ కాట్ మీద అలాగే వాలిపోయింది. ఉన్నట్టుండి కూతురు అడిగింది- ''ఏంటమ్మా ఈమధ్య నువ్వు బాగా డల్‌గా ఏదో పోగొట్టుకున్నదానిలా వుంటున్నావు?''

'అవును పోగొట్టుకుంటూనే వున్నానుగా, వెన్నెల్ని. నా సమస్య నీకు చెప్పలేనులే' అనుకుంది సావేరి మనసులో నిర్వేదంగా.

తన భర్తకు యవ్వనం రివైజ్ అయి మళ్లీ శోభనం రోజులు తిరిగొస్తే ఎంత బావుణ్ణు! వెన్నెల కురిసే మధుర క్షణాల్లో మాత్రమే దేహం దేవాలయమౌతుంది.

★ ★ ★

కళాకృష్ణ అప్పుడప్పుడు ఆఫీసు పనిమీద చెన్నై వెళుతుంటాడు. అలాగే కాన్ఫరెన్స్‌కు హాజరవడానికి వెళ్లబోతుంటే ఈసారి సావేరి కూడా వెంటబడింది ''నేనూ వస్తాను మీతో'' అంటూ.

దాంతో అతను కాదనలేకపోయాడు. అలా చెన్నై వచ్చి ఆఫీసు గెస్ట్ హౌస్‌లో దిగి ఫ్రెషయిపోయి వెంటనే కాన్ఫరెన్స్‌కు వెళ్లిపోయాడు కళాకృష్ణ.

అలా వెళ్తూ వెళ్తూ బోయ్‌కి మరీ మరీ చెప్పాడు ''అమ్మగారికి ఏం కావాలో జాగ్రత్తగా చూసుకో''మంటూ.

సావేరికి అక్కడ ఏసీ రూంలో ఏకాంతం చాలా వింతగా అనిపించింది. ఇంతలో బోయ్ వచ్చి ''పిలిచారా మేడమ్?'' అన్నాడు.

''నువ్వో చిన్న పనిచేసి పెట్టాలి'' అంటూ ఆమె హ్యాండ్ బ్యాగ్‌లోంచి డబ్బు తీసి అతని చేతిలో పెట్టి పనేమిటో వివరించింది.

ఆ రెండు రోజులూ కళాకృష్ణ చాలా బిజీగా ఓరోజైతే అసలు రాత్రి కూడా రాలేకపోయాడు.

''హమ్మయ్య! వచ్చిన పనయిపోయింది. రేపే మన రిటర్న్ జర్నీ'' అన్నాడు. ఆ మాటలకు సావేరి ఏమీ బదులివ్వలేదు కానీ తర్వాత రోజు భర్త తయారవుతోంటే అతని చేతిలో రిజర్వేషన్ టికెట్స్ వుంచి చెప్పింది- ''ఈరోజు మనం నీలగిరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేయబో

## శ్రీయ కృషి

కొత్తతరం నటీమణులు ఇప్పుడు టాలీవుడ్‌లో రాజ్యమేలుతున్నారు. మొదటిచిత్రంతోనే కేరాఫ్ అడ్రస్ పొందిన నటి శ్రీయ. 'సంతోషం'తో అందరి మనసుల్ని రంజింపచేసిన శ్రీయ ఇప్పుడు మంచి హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. యువతరం నటుడు ఉదయ్‌కిరణ్‌తో ఈమధ్య చేసిన 'నీకు నేను నాకు నువ్వు'తో మళ్లీ అందరిదృష్టిలో పడింది. ఎప్పుడూ కొత్తదనం కోసం పరితపించే శ్రీయకి ఈ చిత్రంలో నటనకి మంచి మార్కులే కొట్టేసింది. భవిష్యత్తులో మంచి సినిమాల్లో నటించి గ్లామర్‌తో పాటూ పెర్‌ఫార్మెన్స్ ఉన్న నటిగా గుర్తింపు పొందడానికి తనవంతు కృషిచేస్తోంది.



## కత్రినా భయం

**సల్మాన్‌తో వ్యవహారం ఏమైందని కదిపితే కస్సుమంటోంది కత్రినా కైఫ్. సల్మాన్‌ఖాన్‌తో బాగా కలిసి తిరుగుతున్నట్టు వార్తలొచ్చిన తరుణంలో ఆమెని పలకరిస్తే 'అసలు నేను ఆయన్ని పర్సనల్‌గా కలిసి తిరగలేదు. సబర్బన్ రెస్టారెంట్ ఆలివ్‌లో తన సోదరితో కలిసి సల్మాన్ వచ్చినప్పుడు చూశాను అంతే. అప్పటి నుంచీ మీడియా నాకు, సల్మాన్‌కి ఏదో ఉందంటూ రూమర్లు సృష్టించాయి. వాటిలో వాస్తవం లేదని ప్రజలకి తెలుసు. ఇక ఇలాంటి రూమర్లని నేనూ పట్టించుకోవడం మానేశాను. ఇప్పుడు నా దృష్టంతా కెరీర్‌పైనే కేంద్రీకరిస్తున్నాను' అని సుదీర్ఘమైన వివరణ ఇచ్చింది కైఫ్. ఏవీ పట్టించుకోవడం లేదని అంటూనే రూమర్లు కెరీర్‌ని పాడుచేస్తాయంటోంది.**

తున్నాం''

అతను నమ్మలేనట్టుగా ''వాడ్డూ యూ మీన్? అసలు రిజర్వేషన్ ఎవరు చేశారు?'' అడిగాడు ఆశ్చర్యంగా.

''ఇక్కడున్న బోయ్‌కు డబ్బులిచ్చి చేయించాను. అంతేకాదు, మన రిటర్న్ జర్నీ టికెట్స్ కూడా క్యాన్సిల్ చేయించి మరో నాలుగు రోజుల తర్వాత చేయించాను'' అంది వివరిస్తూ.

''నో నో! నేను వెంటనే వెళ్లి ఆఫీసులో రిపోర్టు సబ్‌మిట్ చేయాలి'' అన్నాడు కళాకృష్ణ కుదరదన్నట్టుగా.

''అలాగయితే మీరెళ్లండి. నేను ఆ రూమ్ బోయ్‌ని తీసుకుని వెళ్తాను. ఏం చేస్తాం'' అంది చిలిపిగా నవ్వుతూ.

అతనికీ నవ్వొచ్చింది. ఫోన్లో వాళ్ల మేనేజింగ్ డైరెక్టర్ని కాంటాక్ట్ చేసి పర్మిషన్ తీసుకున్నాడు, నాలుగు రోజులు ఆలస్యంగా ఆఫీసులో రిపోర్టు చేయడానికి.

ఆ రాత్రి చెన్నయ్‌లో బయలుదేరిన ఆ ఎక్స్‌ప్రెస్ తెలతెలవారుతుండగా మెట్టుపాలెంలో ఆగింది.

అక్కడ కళాకృష్ణ, సావేరి టాయ్ ట్రెయిన్ ఎక్కి అందమైన పచ్చని చెట్లను, హృద్యమైన ప్రకృతి సౌందర్యాన్ని కొండలను కోనలను చూస్తూ ఆనందంగా ఉరుకులు పరుగులతో పయనం సాగిస్తున్న ఆ టాయ్ ట్రెయిన్‌లో ఉదకమండలం చేరుకున్నారు.

దాదాపు ఇరవై ఐదేళ్ల క్రితం అంటే... తమ హనీమూన్‌కి ఊటీకే వచ్చారు. ఆరోజులు వాళ్లిద్దరి కళ్ల ముందూ గిర్రున తిరిగాయి.

అదృష్టవశాత్తూ ఓ స్టార్ హోటల్లో ఈజీగానే సూట్ దొరికింది. వెంటనే ఫ్రెష్షయిపోయి బయటపడ్డారు.

కొత్తగా పెళ్లయిన జంటలానే చేతులు పట్టుకుని వలపురాగాలు ఆలపించుకుంటూ బొటానికల్ గార్డెన్లో, పచ్చిక బయళ్లలో, టీ తోటల్లో పరుగులెడుతూ 'హైడ్ అండ్ సీక్' ఆటలాడుతూ తిరిగి పడుచు జంటై ఆనందంలో మునిగితేలారు మిస్టర్ అండ్ మిసెస్ సావేరీ కళాకృష్ణ.



తిరిగి హోటల్ రూమ్ చేరేసరికి చాలా సమయమైంది. అతను బద్ధకించినా ఆమె వూరుకోలేదు. బలవంతంగా సరిగంగ స్నానాలతో సమయం మరిచిపోయేట్టు చేసింది.

స్నానం ముగించాక నైటీ వేసుకుంది చాన్నాళ్ల తర్వాత. లైట్ తీసేయబోతుండగా ఆమె వద్దని వారించింది. ''వెలుతురులో వెన్నెల కురిస్తే ఆ థ్రిల్లే వేరు'' అంటూ. కళాకృష్ణలోని విద్వాంసుడి మత్తు ఒక్కసారిగా వదిలిపోయింది.

''వెన్నెల కావాలామ్మా?'' అడిగింది గోముగా దగ్గరకు వచ్చిన భర్తకు దూరంగా జరుగుతూ కావాలనే అతన్ని ఏడిపించాలని.

''ఇదేమీ హైడ్ అండ్ సీక్ ప్లే కాదు, బెడ్ టైమ్'' అంటూ ఒక్క అంగలో ఆమెను దగ్గరకు లాక్కుని వీరావేశంతో ఆమెను అధీనపర్చుకుని విజయగర్వంతో ఆమెను గెలిచాడు.

''థాంక్స్ కృష్ణా!'' అందామె.

అలా అక్కడ ఊటీలో గడిపిన మూడు రోజులూ అతని యాక్షన్ అదే! ఆమె డైలాగూ అదే అదే! తిరిగి హైదరాబాదు వచ్చేశాక ఇంటికి రావడంతోటే తన క్లోజ్‌ఫ్రెండ్ బృందావనికి ఫోన్ చేసి అంది సావేరి-

''థాంక్స్ బృందా! నువ్విచ్చిన ఐడియా సక్సెస్. మావారిలో యవ్వనమే తిరిగొచ్చిందా అనిపించింది. నిజమే! నువ్వన్నట్టు ప్రతి దంపతులకు వయసు మీద పడ్డాక ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. మగవాళ్లకయితే ఆఫీసులో బాస్ హెరాస్‌మెంట్, సబార్డినేట్ సమస్యలు, ఆగిపోయిన ప్రమోషన్లు, రేట్లు పడిపోయిన షేర్లు, ఇన్‌కం టాక్స్ సమస్యలు, తల్లవెంట్రుకలు... ఇలా ఇవన్నీ మూకుమ్మడిగా దాడిచేయడంతో సెక్స్ మీద శ్రద్ధ తగ్గిపోతుంది. కొన్నాళ్లకు మానసికంగా పూర్తిగా డల్ అయిపోతారు.

ఇక ఆ తర్వాత దాంపత్య జీవితం అంటేనే అయిష్టాన్ని పెంచుకుని పట్టెమంచాన్ని పడుకోవడానికి మాత్రమే ఉపయోగించే స్థితికి చేరుకుంటారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వారికి భార్యతో ఏకాంతం కావాలి. ఆ ఏకాంతం ఎప్పుడూ వుండే చోట తలుపులు మూసిన గదిలో దొరికే ఏకాంతం కాదు. హనీమూన్.. సెకండ్ హనీమూన్‌కు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా వుంది. నీ సలహా పాటించడం వలన నాకు ఎంతో మేలు జరిగింది బృందావనీ!'' అంటూ సావేరి కృతజ్ఞతలు తెలిపింది.

వాళ్ల హనీమూన్ అనంతరం నిజంగానే వాళ్ల మధ్య వాళ్ల కోడ్‌లోనే చెప్పుకుందాం.. వెన్నెల ధారాపాతంగానే కురుస్తూనే వుంది.

అన్నట్టు ఈమధ్య వాళ్ల మనవడ్ని చిన్న కూతురు గదిలో పడుకోబెడుతున్నారన్న విషయం చెప్పనే లేదు. ☆